
కథ

# అబద్ధాల కోరు

ప్రొఫెసర్ జి. సుబ్బారావు



Anwar

**రామారావును- ఆయున్ని బాగా ఎరిగినవారు డ్రామారావు అని కూడా అంటారు. దానికి కొంత కారణం ఆయున ఇంటిపేరు 'డి' తో వస్తుంది. రెండవ కారణం ఆయున ఏ విషయమైనా ఏ సందర్భమైనా తడుముకోకుండా అబద్ధాలు చెప్పి ఎప్పటికి ఏది మేలో ఆ నాటకం ఆడగలగటం.**

మొన్నటి సీజన్‌లో ఒకనాడు అతనికి మామిడి పండ్లు తినాలనిపించింది. కాని ఏ పదార్థమైనా సరే చాలా చవకగా దొరికితేనే తినడం ఆయున అలవాటు. బస్తీల్లో, నగరాల్లో ధరలు ఎక్కువేగానే ఉంటాయి కదా! ఆయున ఆశ నెరవేరడం కష్టసాధ్యం. ఎందుకో ఆ రోజు మాత్రం ఆయునకు ఈ కోరిక చాలా మనస్సులో ప్రబలంగా గూడు కట్టుకుని ఉండిపోయింది. సరే, కొందామనుకొని కాలినడకతో ఇంటికి బయులుదేరాడు. ఆఫీసులో తనను ఎప్పుడూ ఎర్రకన్నుతో చూచే లలనామణులు, ముఖ్యంగా ఆ లలిత కూడా విరామసమయంలో ఆ సహచరులతో చేరి మామిడి పండ్లను తింటూ ఉండడం తాను చూచాడు కదా!

తోపుడు బండ్లలో అయితే అమ్ముడు పోయేవి కాస్త చవకగా దొరకుతాయి కదా అని దారి వెంబడే వాటి కోసమే చూసుకుంటూ నడక సాగించాడు. కోఠి దాటి నాంపల్లి జంక్షన్ ద్వారా రవీంద్రభారతి దగ్గరకు చేరేసరికి రామారావుకు అలసట వేసింది. అయ్యో ఈ రోజు కోరిక తీరే అవకాశం లేదేమో అనుకున్నాడు. అయితే అప్పుడే కాలిదారిపైన ఒక బండిలో మామిడిపండ్లు కనబడటం ఆయునకు ఉత్సాహాన్నిచ్చింది. అందులోనూ ఆ పండ్లు నిగనిగలాడుతున్నవి. చక చక బండి దగ్గరకు వెళ్లి 'ఏమోయ్ , కేజీ ఎంత?' అని అడిగాడు, 'ముప్ఫయి రూపాయిలయ్యా' అన్నాడు బండివాడు. "ఏమిటో అంత ఎక్కువ చెపుతున్నావు! నేను కూడా ఒకప్పుడు మామిడి కాయల బేరమే చేసాను తెలుసా?" అన్నాడు, రంగస్థల నటుడు కాకపోయినా జీవితంలో ఎన్నో నాటకాలు ఆడిన రామారావు.

'తమకు తెలియనిది ఏమిటి బాబు, ధరలు మండిపోతున్నాయి కదా! మీకు ఒక రూపాయి తక్కువచేసి ఇస్తాను బాబూ తీసుకోండి' అన్నాడు బండివాడు. త్వరత్వరగా పండ్లు ఎంచుతూ, రామారావు అయిష్టంగా తల ఊపాడు. మళ్లీ బండివాడే 'అయ్యా, మీరు కొన్నాళ్లు మామిడి పండ్ల వ్యాపారం చేసినన్నారు కదా, తమది ఏ వూరండి?' అని అడిగాడు. రామారావుని ఈ ప్రశ్న కొద్దిగా ఇరకాటంలో పడేసింది. అయితే అనుభవజ్ఞుడు కదా, బొంకడం ఏమీ కష్టం అనిపించలేదు. 'బనగానుపల్లోయ్' అన్నాడు. ఆ ఊరు తెలిసిన వాడెవడూ ఉండడు అనే ధీమాతో.

'అక్కడ మనది కొట్టు ఉందా? ఏ వీధిలో ఉందండి?'

'ఏమోయ్! నీవు ఆ ఊరిని ఎరుగుదువా?' అన్నాడు రామారావు.

'అదేమిటి బాబూ, అలా అడిగారు? కరణం గారి వీధిలో మొదట్లోనే ఉందిగా మా పెద్దకొట్టు!'

రామారావు నిస్సహాయుడైనాడు. వీడు చూస్తే అదే ఊరివాడిలా ఉన్నాడు దేవుడా ఏమి చేసేది అని కాస్త గాభరా పడ్డాడు. అయితే ఆరితేరిన మనిషి కావడం వలన నిభాయించుకొని 'కొన్నాళ్లు

అక్కడ ఉన్నాం గానీ అసలు మా స్వంత ఊరు అది కాదోయ్' అన్నాడు. 'మరి అసలు ఏ ఊరండి బాబు తమది?' అని మళ్లీ ప్రశ్నించాడు బండివాడు.

'వీడు వదిలేట్లు లేడు హే రామా' అనుకున్నాడు రామారావు. 'అసలు మాది తెనాలి!' అన్నాడు ఆ వూరు చాలా దూరం ఉంది కాబట్టి వీడికి తెలిసి ఉండదనే నమ్మకంతో.

'అరే! బాబూ తమదీ తెనాలేనా? చూసేరా, చూసేరా, వింత! అటుపోయి, ఇటుపోయి మనం ఒకే ఊరు వాళ్లము అయినాము! ఇంతకూ మీరు తెనాల్లో ఎక్కడ ఉంటారండీ?'

'వీడి దుంపతెగ, వీడేమో పట్టు వదలని విక్రమార్కుడు లాగా ఉన్నాడే!' అని డీలా పడ్డాడు రామారావు. అయితే అది కొద్దిసేపు మాత్రమే. 'మాది తెనాలా అంటే తెనాలి టవును కాదోయ్. సుమారు అక్కడికి పదిమైళ్లలో ఉన్న వేమూరోయ్' అనేసాడు.

'అయితే వేమూరి గగ్గయ్యగారిని మీరు బాగా ఎరిగిన వారనుకుంటాను. తస్సాదియ్యా, ఏమి పాడేవారండీ ఆయన! నా చిన్నతనంలో వారివి ఎన్నో పాటలను చూచానండి. మీరు చాలా అదృష్టవంతులు బాబు. మీకు వారబ్బాయిగారు కూడా చాలా ఎరుకనుకుంటాను ... ఆయన పేరు, ఆయన పేరు....'

'హమ్మయ్య వీడికి వేమూరు తెలిసినదిగా లేదనిపించింది రామారావుకు. అందుకే ధీమాగా 'వారి ఇంటిలోనే పుట్టి పెరిగాను అబ్బీ నేను!' అని మీసం మెలివేసుకుని చెప్పాడు రామారావు.

'అవునా! బాబూ చాలా సంతోషం. అయితే నేను మిమ్మల్ని వారింటిలో కాని ఆ వూరిలో కాని చూచిన ఆనవాళ్లే లేవాయే, ఎట్లా బాబు? ఎప్పుడు ఉన్నారండీ, తమరక్కడ? నేను చాలా ఏండ్లు వాళ్లింటిలో, పాలు పోసేవాణ్ని. ఎన్నో రాత్రులు అక్కడనే చదువుకుంటూ పడుకునేవాడ్ని. మాది వారి పక్క ఇల్లే కదా బాబు. అందుకు గాను, మేము వారికి చాలా చేరువగా ఉంటిమి. ఆ మహాతల్లి పెట్టిన అన్నం తిన్న నేను ఎప్పటికీ మరవలేను బాబు' అన్నాడు బండివాడు.

రామారావుకు తన నాటకం అంతా బయటపడే పరిస్థితి కనబడింది. అంతలోనే గుండె ధైర్యం చేసుకున్నాడు. తోటరాముని తలుచుకుని 'ధైర్యే సాహసే లక్ష్మీ' అనుకొని 'వారు మానాన్నగారి మిత్రులు. అందుకు గాను అప్పుడప్పుడుగా వాళ్లింటికి వస్తూ వుంటిని లేవోయ్, అందుకే నీవు చూసి ఉండవు' అనేసాడు.

'ఇంతకు తమ స్వంత ఊరు చెప్పనే లేదు బాబు. తమది ఏ వూరండి బాబు' బండివాడు వదిలేటట్లు లేడు.


వీణ్ణి ఓడించకుండా వదలకూడదు అనుకున్నాడు రామారావు. విజయవాడైతే వాడికి తెలిసి ఉండదులే' అనుకుని అదే చెప్పేశాడు.

రామారావు అదృష్ట పరీక్ష అంతటితో ఆగలేదు.

'అక్కడ తమరు ఏ వీధిలో ఉండేవారు బాబు? విజయవాడ చాలా పెరిగిందంటారు కదా, అయ్యా?' వాడు సులువుగా వదిలేట్లు లేడు వాని మాటల్లో విజయవాడ వానికి తెలియ నట్టుందని అనుకొని 'విశ్వనాధ సత్యనారాయణ గారి ఇంటి పక్క యిల్లేనోయ్' అని ఢంకా వాయించాడు రామారావు. అయితే వప్పులో కాలేసి ఉన్నానని రామారావుకు వాడి మరో ప్రశ్న వినేదాకా తెలియలేదు. 'అరే, అట్లాగా బాబు? మేమూ ఆ మహాకవి గారి ప్రక్కింటి వాళ్లమే కదా! మా అక్క పద్మావతి అమ్మగారు మీకు తెలిసే ఉంటారు.

దేవుడా ఏమిటీ పరీక్ష? బేరంలో నాలుగు రూపాయలు మిగలకపోవునా అనిపోతే ఈ సుడిలో ఇరుక్కుపోయినాను. వీడెవ్వడో మహా గడుగ్గాయి లాగా ఉన్నాడు. వీడికి స్వస్తి పలుకవలసిందేనని తీర్మానించుకొని, 'చూడబ్బీ అదంతా ఒక పీడకల. దాన్ని నెమరువేసుకోవడం నాకిష్టం లేదు. ఇంతకూ మామిడిపండ్లు ఎంతకిస్తావు చెప్పు, నేను త్వరగా ఇల్లు చేరాలి!' అని అడుగు వేయబోయాడు రామారావు.

'బాబూ... బాబూ, వెళ్లకండి. మీరు మాకు చాలా తెలిసిన వాళ్లు కాబట్టి నేను కొనిన ధరకే ఇస్తాను. అదీ మీకు కాబట్టి. ఇరువై అయిదు



## తేజస్విని ఎదురుచూపులు

పద్మినీకొల్హాపురే చెల్లెలు ఈ తేజస్విని. 'పాంచ్' చిత్రంలో నటించింది. చిత్రనిర్మాత పద్మిని భర్తా, తేజస్విని బావా అయిన టూటూ శర్మ. చిత్రం విడుదలైతేనే తేజస్వినికీ, శర్మకూ బ్రేక్ వస్తుంది. అందుకని బావామరదళ్లిద్దరూ చిత్రం విడుదల కోసం ఎదురు చూస్తున్నారు. ఇంతకూ అసలు సంగతేమిటంటే, 'పాంచ్' చిత్రంలో తేజస్విని, నలుగురు అబ్బాయిల మధ్య ఏకైకనాయికగా వుండి బోలెడంత ఎక్స్‌పోజ్ చేసిందట.



రూపాయలు కేజీ. కొననిదే తవరు వెళ్లకూడదు, నాపైనా ఆ కనకదుర్గమ్మ పైనా ఒట్టు బాబూ!'

రామారావుకు గత్యంతరం లేకపోయింది. ఎక్కువేమో అని మనస్సు గట్టిగా చెబుతున్నా విధి లేక యాభై రూపాయలు ఇచ్చి రెండు కేజీలు కొని బరువుగా ఇంటివైపు నడిచాడు. పండ్ల బండివాడు ఇటు తిరక్కుండా త్వరగా సాగిపోయాడు.

అయితే ఆయనకు ఆ బండివాడి విషయంలో ఒక గట్టి అనుమానం మొదలైంది. వాడికి ఇన్ని ఊర్లు నిజంగా తెలుసా? లేక వాడు నాలాగే బాగా 'గేస్' కొడుతున్నాడా? చూస్తే చాలా ఆరితేరిన వాడిలా ఉన్నాడు. గడుసు పిండం అయి ఉంటాడు!' అని అనుకొని ఎదురుగా వస్తున్న మరొక మామిడి పండ్ల బండివాడితో 'మామిడి' పళ్లు కేజీ ఎంతోయ్?' అన్నాడు.

'ఇంతవరకు కేజీ పదిహేనుకి అమ్మినాను అయ్యగారూ. ఇప్పుడేమో చీకటి పడుతోంది కదా పన్నెండు రూపాయలకైనా ఇచ్చేస్తాను బాబూ' అన్నాడు.

రామారావు గతుక్కుమన్నాడు. ఎంత తేడా! సగానికి సగం ధరా? తనను వాడు బాగా బోల్తా కొట్టించాడు. ఇంతకూ తూకం కూడా మోసం చేయలేదు కదా? నేరుగా ఇల్లు చేరగానే తనకు బాగా తెలిసిన చిల్లర కొట్టులో తూకం చేయించి చూడగా పండ్లు ఒకటిన్నర కేజీ తూగినాయి.

ఆ రాత్రి రామారావుకి చాలా కష్టం అనిపించింది. మర్నాడు వాణ్ని పట్టుకొని బాగా దులుపుదామనుకున్నాడు. మరుసటి సాయంత్రం పని వేగంగా ముగించుకొని నిన్నటి చోటుకు చేరుకున్నాడు. పండ్ల వ్యాపారి అబ్బాయి లేడు గాని బండి అదే ఉన్నది. కాని మనిషి మారాడు. రామారావు నివ్వెరపోయాడు. అతన్నే అడిగాడు నిన్నటి మనిషి ఎక్కడని?

'తమరు ఏమంటున్నారు బాబూ? నేనే ఈ బండి యజమానిని, మీరేదో పొరబడినారు. వేరే మనిషి ఎవరు బాబూ' అంటూ చక చక బండిని తోసుకుపోసాగాడు ఆ బండివాడు.

రామారావుకు అంతా అయోమయంగా ఉంది. 'ఏమిటీ చోద్యం, నిన్న తను చూసింది నిజం కాదా?' తనను తానే గిల్లుకున్నాడు.

అప్పుడే తన దగ్గరికి ఒక ఆసామి వచ్చాడు. వెనకటి దినం అతన్ని ఆ మానుకింద చూచినట్లుగా లీలగా గుర్తు.

అతనే అన్నాడు. 'అయ్యా నేనెప్పుడూ ఇక్కడనే ఉంటాను. కాబట్టే, నిన్న జరిగినదంతా నాకు బాగా తెలుసు. వాడు మీలాంటి వాళ్లందరికో ఇదివరకు ఇలాగే చాలాసార్లు టోకరా వేసాడు. ఇంతకూ వాడెవ్వడనుకున్నారు? ఒకనాటి మేటి రంగస్థల నటనాగ్రేసరుడండీ. చాలా ఏండ్లు నాటకాలల్లో వెలిగాడు. అక్కడేమీ సాధించకపోగా ఆ అనుభవాన్ని సరదాకోసం వాడుకొని నిజజీవితంలో ఆనందం సాధిస్తున్నాడు. ఎంతటి మేధావో మీకు యిప్పటికైనా అర్థం అయిందనుకుంటాను. మీరు అతన్ని చూచి జాలి పడాలి తప్ప కోప్పడకూడదు. దీన్ని మరిచిపోయి హాయిగా వెళ్లండి బాబు.'

రామారావు గత్యంతరం లేక భారంగా ఇంటివైపు రెండడుగులు వేసి ఏదో తోచినట్టు 'ఇంతకు అతని పేరేమండి?' అని అడిగాడు.

'పేరా? బాబూ మీరు వినే ఉండవచ్చు! నటశేఖర రామారావు అని.'

రామారావు స్వగతంలో అనుకున్నాడు. 'అయ్యా, నీకు జోహారు! నేను 'డి. రామారావు'ను. నన్నందరూ ఆ 'డి' ని కలిపి డ్రామారావు అంటారే గాని నీవే నిజమైన డ్రామారావు!' ■

### మహిమ మారింది

'పర్‌దేస్'తో రంగప్రవేశం చేసి, తరువాత కొన్ని చిత్రాల్లో చేసినా, పెద్దగా కెరీర్‌గ్రాఫ్ పెరగని నటి మహిమాచౌధరి. ఎవరితోటీ కలవకుండా తనదో లోకం అన్నట్టుగా వుండే మహిమ, ఇటీవల బాలీవుడ్ పార్టీలకు తెగ హాజరవుతోందట. అలాగిలాక్కాదు, అత్యంతాధునికంగా, రకరకాల స్టయిల్స్‌లో, డ్రెస్సుల్లో దిగబడుతూందట. అందరూ చూసి "ఓ, ఎంతందంగా వుంది!" అని మెచ్చేసుకుంటున్నారు. ఇదెంతదాకా వచ్చిందీ అంటే, "మహిమ లేని పార్టీలో మజాయే లేదు!" అనుకునే దాకా. ఇంకో విశేషమేమిటంటే, ఇటీవల జరిగిన లక్మే ఇండియా ఫాషన్ వీక్ ఫంక్షన్‌కు, మహిమతో పాటు పాత బాయ్ ఫ్రెండ్ లియాండర్ పేస్ కూడా హాజరు కావటం. మహిమ మాత్రం, "వి ఆర్ జస్ట్ ఫ్రెండ్స్!" అనే పాటే పాడుతూంది.



### గోవిందలోని మరో కోణం

చక్కని డైలాగులూ, మాడ్యులేషన్, బాడీ లాంగ్వేజ్‌తో గోవింద అందరినీ నవ్విస్తూ, హాస్యనటుడుగా పేరు తెచ్చుకున్నాడు. కొంత కాలం కవిత్వం కూడా వెలిగించిన సంగతి అందరికీ తెలుసు. ఇహనిప్పుడు 'రాజా భయ్యా' చిత్రంలో గోవింద చేత పాట పాడిద్దామని నిర్ణయించుకున్నాడు నిర్మాత. గోవింద గానం వినాలని అభిమానులంతా ఎదురుచూస్తున్నారు ఎంతో ఆత్రుతగా.